విశాలాంధ్ర

రాజ్యాంగ నిర్మాత సాక్షిగా పెంచిన పింఛన్లు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకేరు గ్రామంలో సామాజిక భద్రతా పింఛన్లను ప్రభుత్వం రూ.2,500ల నుండి రూ.2,750లకు పెంచిన సందర్భంగా ఫించను వారోత్సవాలలో భాగంగా ఆదివారం జాకేరు సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, వైసిపి నాయకులు బుద్ధ అప్పలనాయుడు, సచివాలయం కన్వీనర్ బుద్ధా కృష్ణ చేతుల మీదుగా ఉదయం 6 గంటల నుండి సచివాలయ పరిధిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా పలువురు లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ వృద్ధాప్య,వితంతు పింఛన్లను పెంచడంతో అవ్వ తాతల ముఖాల్లో ఆనందానికి అవధులు లేవన్నారు.అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మాట తప్పని,మడం తిప్పని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేరుగాంచారన్నారు.అలాగే ఇచ్చిన మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయితీ కార్యదర్శి ప్రభుదాసు, గ్రామ వాలంటీర్లు తదితలులు పాల్గొన్నారు.

మంత్రి బొత్సను కలిసిన

మంత్రి బొత్సను కలసిన ఏఐటీయూసీ నేతలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నేత ఎస్. రంగరాజు, ఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేశ్ ల ఆధ్వర్యంలో నగరంలోని ప్రముఖులను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను ఆయన నివాసంలో కలసి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేశ్, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు, ఎంహెచ్ఓ డా.సత్యనారాయణ తదితరులను వారి వారి కార్యాలయాలలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జలగడుగుల కామేశ్ మాటాడుతూ జిల్లా ప్రజలతో పాటు తోటి కార్మిక, కర్షక, ఉద్యోగులు అంతా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, సిరిసంపదలతో తులతూగాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె. చిరంజీవి, బి.శంకర్, ఎస్.శివ తదితరులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

తెర్లాం : మండలంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న గర్భాపు సోదరులు శాంతకుమార్, రామారావు. అదే విధంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాసురావు ను కలిసి గర్భాపు రామారావు, గర్భాపు శాంతకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియయజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంతో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - మెంటాడ : మండలంలో పలు చర్చిలలో మరియు వివిధ వర్గాలకు చెందిన యువకులు వృద్ధులు పిల్లలు ఎంతో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 కొత్త ఏడాదికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాస్టర్ బండి సాల్మన్ రాజు మరియు పాస్టర్ బండి నతానియేలు విశ్వాసులను ఆశీర్వదించారు. 2023 వ సంవత్సరములో నూతన కిరీటం ధరించి ఆయురారోగ్యాలతో, ఆనందంతో, శాంతి సమాధానం తో దిన దినము వర్ధిల్లాలని భగవంతుని ఆశీర్వాదాలు మెండుగా పొందాలని ఆకాంక్షించారు. అలాగే మండలంలో గల వివిధ రాజకీయ పార్టీ నాయకులను ఆయా పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రాణం తీసిన కబడ్డీ

విశాలాంధ్ర - పూసపాటిరేగ : నూతన సంవత్సర సందర్భంగా డిసెంబరు 31వ తేదీన వెంపడం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం తో కబడ్డీ పోటీల్లో ఎరుకొండ మరియు కొవ్వాడ గ్రామస్తులు కబడ్డీ ఆడుతుండగా కొవ్వాడ గ్రామానికి చెందిన వ్యక్తి కూతకు వెళ్ళగా ఎరుకొండ గ్రామస్తుడు అయిన ఆల్తి రమణ, తండ్రి శ్రీనివాసరావు, 18 సంవత్సరములు అను అబ్బాయి కూత కి వచ్చే వ్యక్తిని పట్టుకునే ప్రయత్నంలో ఆల్తి రమణకు ప్రమాదవశాత్తు తల నేలకే తగలడం వల్ల మెడ విరిగినది. అంతట అతనిని విజయనగరం మరియు విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్ కి తరలించడం జరిగినది. చికిత్స పొందుతూ ఆల్తి రమణ ఆదివారం ఉదయము చనిపోయినట్లు అతని చిన్నాన్న అయినా పిన్నింటి శ్రీనివాసరావు రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై నరేష్ దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంత్రి బొత్స, కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మంత్రి బొత్స సత్యనారాయణకు, ఆయన సతీమణి, మాజీ ఎంపి ఝాన్సీలక్ష్మికి వారి స్వగృహంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బొత్స దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి, కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో అధికారులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఛాంబర్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జాయింట్ కలెక్టర్‌కు, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఇతర రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సహాయ సంచాలకులు డి.రమేష్ కేక్ కట్‌చేసి, అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్య నారాయణకు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు, ఎడి రమేష్ ఆధ్వర్యంలో, డివిజనల్ పిఆర్ఓ ఎస్.జానకమ్మ, ఇతర సిబ్బంది వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలు సంతోషంగా ఉండాలంటే జనసేన అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడు కలను ఆదివారం ఉదయం జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు ఆధ్వర్యంలో స్థానిక ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్దనున్న హెటల్ జి.ఎస్.అర్.లో ఉన్న పార్టీ కార్యాలయంలో జనసైనుకుల మధ్య నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముందుగా కేక్ ను కోసి వేడుకలను ప్రారంభించారు, అనంతరం జనసేన నాయకులు, జనసైనుకులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని, వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గిరడ అప్పలస్వామి, పాండ్రంకి అప్పారావు, ఉల్లి సంతోష్, లీగల్ సెల్ జిల్లా అధ్య క్షుడు డోల రాజేంద్రప్రసాద్, పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు, పార్టీ కార్య నిర్వాహక సభ్యులు మామిడి దుర్గా ప్రసాద్, జిల్లా చిరంజీవి యువత అధ్య క్షుడు త్యాడ రామకృష్ణారావు ఉన్నారు.

సచివాలయ కమిటీ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - జామి : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణకు, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ కమిటీలకు ప్రత్యేక హక్కులు అనధికారికంగానే వచ్చేసాయి. ప్రతీ సచివాలయానికి ముగ్గురు సభ్యుల కమిటీలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. తాజాగా సచివాలయాల కమిటీ పరిదిలోకి వలంటీర్లు వచ్చేసారు. ఈనెల పెరిగిన పింఛన్ మొత్తాన్ని కలిపి ప్రభుత్వం ఒక ప్రత్యేక కవర్‌లో పింఛన్‌దారునికి పింఛన్ మొత్తాన్ని అందజేసే బాధ్యతను సచివాలయాల కన్వీనర్‌లకు అప్పగించింది. ఈమేరకు వలంటీర్లు సచివాలయాల కమిటీల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. మొదటి రోజున సచివాలయాల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా లబ్ధి దారులకు పింఛన్ అందజేసారు. ఈసమయంలో సచివాలయ కమిటీ సభ్యులు పింఛన్ ఏవిదంగా అందుతుందో, వారి ఇంటికి ఏఏ పథకాలు వస్తున్నాయో తెలుసుకుంటూ జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే సచివాలయాల పరిదిలోని వలంటీర్లుతో కమిటీ సభ్యులు సమావేశమవుతూ ఇకపై ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు తమ ఆధ్వర్యంలోనే జరగాలని ఆదేశిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు తమకు నచ్చిన విదంగా విదులు నిర్వహించిన వలంటీర్లు ఇకపై కమిటీ పరిదిలోనే ఉండాల్సి వుంది.

దత్తి వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో గల దత్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు శ్రీమత్ కందాడ హరికృష్ణ మాచార్యుల ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజాము ఉదయం 5 గంటల నుండి విశేషమైనటు వంటి పూజలు జరుపబడును అని స్థానిక విలేకరులకు తెలియ జేశారు. సుప్రభాత సేవ తిరుప్పావై సేవాకలం అనంతరం భక్తులకు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించబడును అని అన్నారు. అదేవిధంగా ఈనెల 14న అనగా భోగి రోజు ఉదయం విశేష మైన పూజలు జరుపబడును 6 గంటలకు శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం జరుగును కావున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పూజలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పెంకు తిరుపతినాయుడు లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

మాటతప్పని మహానాయకుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఇచ్చిన మాట తప్పని మహానాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని, చెప్పినట్టుగానే పింఛన్ సొమ్మును ముఖ్యమంత్రి జగనన్న పెంచుకుంటూ వెళ్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ప్రభుత్వం రూ.2,500/-ల నుండి రూ.2,750/-లకు పెంచిన సందర్భములో ఫించను వారోత్సవాలలో భాగంగా బొడ్డవర సచివాలయ పరిధిలో పలువురు లబ్దిదారులకు ఫించన్లను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు దంపతులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పేర్కొన్న 98శాతం హామీలను సీఎం నెరవేర్చారని గుర్తు చేశారు. అదే తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఎన్నికల మ్యానిఫెస్టోను వెబ్ సైట్ నుండి తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమారి మీనా, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, పంచాయితీ కార్యదర్శి బంగారునాయుడు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీటీసీ గార తవుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతి నగరం మండలం జెడ్పీటీసీ సభ్యులు గార తౌడు జన్మదిన వేడుకలు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు సుభాషిని, పుష్ప, నాగమణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, తుమ్మిక పల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, మరియు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - రామభద్రపురం : మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి మహిళలు ఇంటి ఆవరణలో వివిధ రకాలరంగులతో రంగవల్లికలు వేసి సందడి చేశారు. అలాగే మండల అధ్యక్షులు లక్ష్మణరావుకు అధికారులు ప్రజాప్రతినిధుల వివిధ గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు ఆయన కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు కలిసి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జివర్యులు బేబీ నాయనకు మాజీ మంత్రి రంగారావుకు బొబ్బిలి కోటలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానంతో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - గంట్యాడ : మండలంలోని మురిపాక గ్రామంలో యువకులు శ్రమదానం చేసిపారిశుధ్య పనులు చేపట్టారు.నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా లోపల అంతా కలసి స్వచ్ఛందంగా చందాలు వేసుకుని ప్రతి ఇంటికిచెత్త బుట్టలు పంపిణీ చేశారు. అపరిశుద్ధ్యం వల్ల కలిగే నష్టాలనుప్రజలకు వివరించారు. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేసుకోవడం పొడి చెత్త పొడి చెత్త నిర్వహణపైఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యువకులు మహిళలుపాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారంనాడు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలను జిల్లా కలక్టర్ నిషాంత్ కుమార్ కేకును కోసి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభంచేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ కు జాయింట్ కలెక్టర్ ఆనంద్, ఐటీడీఏ పిఓ విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు,పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి హేమలత, సీతమ్మపేట ఐటీడీఏ పీఓ నవ్య, పాలకొండ డివిజన్ సబ్ కలెక్టర్ నురుల్ కౌముర్‌లు పుష్పగుచ్ఛెంలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారికి జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని వారు స్వీకరించారు. జిల్లాల్లోని పోలీస్ అధికారులు కూడా జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నూతనసంవత్సర వేడుకలలో కలెక్టర్ నిషాంత్ కుమార్‌కు శుభాకాంక్షలు చెప్పిన వారిలో జిల్లా పౌర సంబంధాల అధికారి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.జగన్నాథరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, డిఆర్‌డిఏ ప్రోజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, గ్రామ,వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టిబాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా మలేరియా అధికారి కె.పైడిరాజు, జిల్లా గ్రామ పంచాయతీఅధికారి బలివాడ సత్యనారాయణ, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ పాల్, ఐటీడీఏ ఉప వైద్యాధికారి డాక్టర్ మంతిని వినోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టరు జగన్మోహన్, జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం షణ్ముఖ రాజులతో పాటు జిల్లాలోనితహశీల్దార్లు, ఎంపిడిఒలు, రెవెన్యు,పోలీస్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పత్రికా విలేఖరులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆనంద్ కు, ఐటీడీఏ పీఓ బంగ్లా వద్ద పిఓ విష్ణు చరణ్‌కు, జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయంలో డిఆర్ఓ వెంకటరావుకు, ఆర్‌డిఓ కార్యాలయంలో అర్ డిఓ హేమలతకు, పార్వతీపురం డిఎస్పీ కార్యాల యంలో డిఎస్పీ సుభాష్‌కు, సీతమ్మపేట ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో నవ్యకు, పాలకొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నురుల్ కౌమురులకు పెద్ద ఎత్తున అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు తరలి వచ్చి స్వాగతం పలికారు.

నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

రాష్ట్ర టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర టిట్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. ఆదివారం పార్వతీపురం లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్..జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రములో టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ పై గత సంవత్సరాల కాలం నుండి జరిగినటువంటి అభివృద్ధిని సంపన్నులు సైతం ఆశ్చర్య పడేలా ఆయా గృహ సముదాయాలలో లబ్ధిదారులకు కల్పిస్తున్నటువంటి మౌళిక సదుపాయాలు మొదలగు అంశాలు పై ప్రజలందరికీ తెలియజేసేలా వినూత్న పద్ధతి లో లిటిడ్కో వార్షిక క్యాలెండర్ -2023లి ను ఛైర్మన్ మరియు లబ్ధిదారుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తదుపరి నూతన సంవత్సరం సందర్భంగా లబ్ధిదారులు మరియు ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ లో మునిసిపల్ ఆర్ పి లు చేస్తున్న కృషి కి వారు అందరికి బట్టల బహుకరుణ చేయుట జరిగింది. భారతదేశములో కేవలం ఒక్క రూపాయికే ఇళ్ళు ఇచ్చే ముఖ్యమంత్రి ఎవ్వరైనా ఉన్నారు. అంటే అది కేవలం . జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని మరి అటువంటి పేదల ప్రభుత్వం, ప్రజానాయకుడు,అభినవ ఆశాజ్యోతి అయిన మన జగనన్నను రాబోయే 30 సంవత్సరాలు కూడా వారే ఈ ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా ఉండే విధముగా మీ అందరూ ఆశీర్వదించాలని లబ్ధిదారులను ఈ బృహత్తర కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులకు కోరడం జరిగింది. అనంతరం ఛైర్మన్ గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యములో రాష్ట్రములో నేటివరకు సుమారుగా 45వేల గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని రాబోయే మరో మూడు నెలలో ఇంకొక 50 వేల గృహాలను మరియు మిగిలిన గృహాలను కూడా దశల వారీగా లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వ పక్షాన తగు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్క లక్ష్ము నాయుడు, మండల పకీరు నాయుడు, తాడ్డి రమేష్,బోను రామినాయుడు పలువురు యం.పి.టి.సిలు, గ్రామ సర్పంచ్ లు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విలువలతో కూడిన పత్రిక

విశాలాంధ్ర - రేగిడి : విశాలాంధ్ర పత్రిక విలువలతో కూడుకున్నదని రేగిడి మండలం మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు అన్నారు. ఆదివారంనాడు తన నివాసంలో విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ప్రచారణ ఎంతో ఆదరణ పొందుతున్న పత్రికని, నాటి రోజుల్లో ఉద్యమాలకు ఊపిరి అందించిన పత్రిక విశాలాంధ్ర దేనిని, ప్రజలలో చైతన్యవంతం చేసిన పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగిడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలి : మాజీ ఎమ్మెల్సీ జగదీష్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, అభిమానులు, అధికారులు, తదితరులు పుష్పగుచములు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా సంతోషంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వెంకట్ నాయుడు, పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు జి రవికుమార్, డి మోహన్ రావు, కే తిరుపతిరావు, పి వేణుగోపాల్ నాయుడు తో పాటు కౌన్సిలర్లు గౌడ్ నాయుడు, వెంకట రామమూర్తి, మధుసూదన్ రావు, అరకు పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధికారులు గర్భాపు ఉదయభాను, నాయకులు బోను దేవి చంద్రమౌళి, జి.చంద్రమౌళి, బేత వెంకటరమణ, ప్రదీప్, వెంకటరావు, రామ్మూర్తి, రవిశంకర్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఎం ఆర్ సి వద్ద యూ టి ఎఫ్ 2023 క్యాలెండర్ ను ఆదివారం ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం యూటీఎఫ్ చేస్తున్న ఉద్యమాల గూర్చి వారంతా వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని యూటీఎఫ్ సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : గతంలో ఏదైతే తాను ఇచ్చినమాట ప్రకారం అవ్వ, తాతల, అక్కచెల్లెమ్మల ఆశలను నెరవేర్చే విధంగా అభాగ్యులకు, అనాధలకు ఆసరాగా నిలిచి తీరుతాను అని మాట ఇస్తూ ప్రతి ఏడాది పెన్షన్ పెంచుకుంటూ పోతూ 3000 రూపాయలు చేస్తానని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే జోగారావు జోగారావు అన్నారు. పురపాలక సంఘంలో ఇప్పటికే సుమారుగా 5,375 పింఛన్లు ఇవ్వటమే కాకుండా ఈనెల నుంచి మరో 250 పైచిలుకు కొత్త పెన్షన్లను సైతం మంజూరు చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఆసరాగా పరిపాలన సాగించడం జరుగుతుందని ఆదివారం పార్వతీపురం పురపాలక సంఘం కార్యాలయం ప్రాంగణంలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో ఇదే పింఛను పొందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే వారిని, లంచం ఇస్తే గాని పింఛన్ దొరకని పరిస్థితి నుంచి నేడు అర్హత ఒక్కటే ప్రామాణికంగా నేరుగా లబ్ధిదారుడు ఇంటికే వాలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడమే కాకుండా ఏ ఒక్క లబ్ధిదారులు కూడా ఎటువంటి ఇబ్బంది పడకుండా పింఛన్ కోసం రోజుల తరబడి వేచి చూడని పరిస్థితిని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, దేశంలో మరెక్కడా లేనివిధంగా ఈ బృహత్తర వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజల ముంగిటకే చేరవేస్తున్న ఏకైక ప్రభుత్వం మన వైసీపీ ప్రభుత్వం అని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్పర్సన్ కొండపల్లి రుక్మిణి వైస్ చైర్మన్ ఇందుకూరు గుండేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ రామప్ప నాయుడు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్ వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ



విశాలాంధ్ర - కురుపాం : విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను మాజీ ఉపముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిష్పక్షపాత వైఖరితో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న విశాలాంధ్ర సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జి.సుజాత, ఎఎంసి చైర్మన్ నిమ్మల. వెంకటరావు, మండల కన్వీనర్ గౌరీశంకర్, సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, కురుపాం రిఫోర్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

విశాలాంధ్ర - పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ జిల్లాసిబ్బంది జిల్లా ప్రోజెక్టు మేనేజరు షణ్ముఖరాజు అధ్వర్యంలో జిల్లా అధికారులని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ రాబర్ట్ పాల్ ను కలిసి సిబ్బంది అంతా కలసి పుష్ప గుచ్చెం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారంతా కలిసి జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు తదితరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ జిల్లా సిబ్బంది మంతిని మానస, ప్రశాంతి, నరసింహ, కళ్యాణ్, యశోద, తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏఓబీ ఎస్‌డీసీగా జ్ఞాన వేణి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జి విభాగం పర్యవేక్షకులుగా పనిచేస్తూ పదోన్నతి పొందిన జ్ఞాన వేణి అనకాపల్లిలో గల నావల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్స్ బేస్ (ఎన్.ఏ.ఓ.బి) ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ అయ్యారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

పర్యాటక రంగం, పట్టణాభివృద్ధికి ప్రణాళికలు : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలో పర్యాటక అనుకూల ప్రదేశాలు అనేకం ఉన్నాయని వాటిపై దృష్టి సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. గుమ్మ లక్ష్మి పురం లో ఎకో టూరిజం ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందని, ప్రాంత ప్రకృతిని మార్పు చేయకుండా అందుకు అనుగుణంగా చక్కటి ప్రాజెక్టును నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టు జనవరి నెలలో ప్రారంభమవుతుందని ఆరు నుంచి ఏడు కాటేజీలను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన సంస్కృతి అనుసరించి ప్రాజెక్టులను చేపడతామని చెప్పారు. సీతంపేట మండలంలో ఆడాలి వ్యూ పాయింట్ వద్ద ఆరు నుండి ఏడు కాటేజీలు రానున్నాయని చెప్పారు. తోటపల్లి రిజర్వాయర్ వద్ద సమగ్రమైన ప్రణాళికతో దేవాదాయ, పర్యాటకశాఖల సంయుక్త ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టామని ఆయన వివరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాధాన్యత భవనాలను జిల్లాలో శరవేగంగా నిర్మించుటకు అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లా ఏర్పడినప్పుడు గ్రామ సచివాలయాల నిర్మాణాలు ప్రారంభంకానివి 70 వరకు ఉండేవని ప్రస్తుతం అన్నింటి నిర్మాణాలు ప్రారంభించామని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు 130 ప్రారంభానికి ఉండగా ఇప్పుడు ప్రస్తుతం కేవలం 22 మాత్రమే ఉన్నాయని, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో 153 ఉండగా 24 ఉన్నాయని ఇవి కొండ శిఖరం గ్రామాలు, ప్రాంతాలు ఉండటం వలన నిర్మాణాలు జాప్యం జరుగుతుందని చెప్పారు. పార్వతీపురం పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. బైపాస్, ఎన్.హెచ్ అనుసంధానం అవసరమని అన్నారు పార్వతిపురం పట్నానికి బైపాస్ ఏర్పాటు చేయడం, జాతీయ రహదారి తో అనుసంధానం చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని అన్నారు.పట్టణంలో పార్కులను అభివృద్ధి చేయుటకు అలాగే చెరువుగట్ల వద్ద వాకింగ్ ట్రాక్ నిర్మించుటకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో ఏనుగుల సమస్య ఉందని దీన్ని వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ చట్టం పరిధిలో చేపట్టకు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. జిల్లాలో పౌష్టికాహార లోపం, బాల్య, తరచూ గర్భం ధరించడం వంటి కొన్ని సమస్యలను గుర్తించామని, గ్రామాల వారీగా వాటిపై చర్యలు చేపడతామని అన్నారు. వీటిని రూపుమాపాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పట్టణంలో మురుగు కాలువల పరిస్థితి మెరుగు పరచాల్సి ఉందని, రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందని అన్నారు. వీటికి ప్రజల సహకారం అవసరమని ఆయన కోరారు. కాలువల్లో పాలిథిన్ సంచులు పడవేయడం జరుగుతుందని తద్వారా వివిధ ప్రాంతాల్లో అపారిశుద్ధ్యత, నీటిపారుదలకు ఆటంకం కలుగుతున్నాయని చెప్పారు.

2023లో అందరు సుభిక్షంగా ఉండాలి : కర్రోతు బంగార్రాజు

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలోని పోలిపల్లిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ అద్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నాయకులు కర్రోతు బ్రదర్స్‌ను పూలమాలతో సత్కరించి కేక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 వ సంవత్సర అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏ లో 2023 నూతన సంవత్సర వేడుకలు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.నవ్యకు అధికారులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా అన్ని ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.

పెంచిన పింఛన్ కానుక పంపిణీ

విశాలాంధ్ర - భామిని : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు పింఛన్‌దారులు తెలియజేశారు. అర్హులైన అవ్వ, తాత లకు, వితంతువులకి దివ్యంగుల కి ప్రతీ నెలా ఒకటో తేదీన వేకువ జామున అందిస్తున్న పింఛన్ల పంపిణీ ఆదివారం బిల్లుమడ, బత్తిలి-2 సచివాలయల పరిధిలో సర్పంచ్ సిగడాన రాధాకృష్ణ, వేల్ఫర్ అసిస్టెంట్ నిమ్మల గంగా రావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్య మంత్రి జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదు 2,750 రూపాయలకి పెంచడం పట్ల లబ్దిదారులు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇళ్ళ శ్రావణ్ కుమార్, దామోదర శ్రీరామ్, నిమ్మల రూపకుమారి, మిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో స్పందించిన వైసీపీ నేత

విశాలాంధ్ర - భామిని : సకాలంలో స్పందించిన వైసిపి నేత తమ వాహనంలో బాధితురాలికి హాస్పటల్ కు తరలింపు వివరాలోకి వెళ్తే భామిని మండల వైసిపి మండల కన్వీనర్ తోట సింహాచలం ఆదివారం పాలకొండ నుండి పార్టీ నేతలతో కలిసి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా సీతంపేట మండలం, హడ్డుబంగి మలుపు వద్ద పాలకొండకు చెందిన జ్యోతి ప్రమాదానికి గురైంది. బాధితురాలు సహాయకోసం ఎదురుచూస్తుండగా తమ వాహనం ఆపి సపర్యలు చేసి వైద్య సేవల నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు స్టాఫ్ నర్స్‌గా బగ్గా మర్రిపాడు పి.హెచ్.సి కి నైట్ షిఫ్ట్ డ్యూటీకి వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని లారీ ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలు పాలైంది.

పెన్షన్లను పంపిణీ చేసిన టిట్కో చైర్మన్ ప్రసన్నకుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్ర టిట్కో చైర్మన్ ప్రసన్నకుమార్ ఆదివారం పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డ్ లో పాలకొండ పార్వతి లబ్ధిదారురాలు కు పెన్షన్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి .వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి యొక్క దివ్య సందేశము ను ప్రసన్న కుమార్ వివరించారు. ప్రభుత్వం పెంచి పెన్షన్లను సద్వినియోగం చేసుకొని సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.

పింఛన్ల పంపిణీలో కన్వీనర్లు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని 35గ్రామపంచాయతీలోఆదివారం పింఛన్లు పంపిణీలో గ్రామవాలంటీర్లతో పాటు సచివాలయాలకు కొత్తగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియమించిన ముగ్గురు కన్వీనర్లు పాల్గొని వారి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. దీంతోపాటు ఈనెల నుంచే 2500 రూపాయలనుండి 2750రూపాయలకు పెన్షన్లు పెంచిన సంగతి తెలిసిందే. మండలంలోని అన్ని పంచాయతీలో పార్టీఅదేశాలు మేరకు కన్వీనర్లు పాల్గొని పింఛన్లు పంపిణీ దగ్గరుండి పంపిణి చేసినట్లు ఎంపిపి బలగ శ్రీరాములునాయుడు, జెడ్పీటీసి బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు తెలిపారు.

ప్రజాప్రతినిధలకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కురుపాం : 2023 నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండల పరిషత్, సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులకు శన్మానం చేశారు. జడ్పీటీసీ జి.సుజాత, ఎఎంసి చైర్మన్ నిమ్మల. వెంకటరావు, ఎంపీటీసీలు బంగారు నాయుడు, సంతోషి, వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కు మండల పరిషత్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది దుశ్శాలువలతో శన్మానం చేసి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు చంద్రశేఖర్, నాయుడు, అరుణ, రామచంద్రరావు, ఉపాది హామి ఎపిఓ బావాజీ, వెలుగు ఎపిఎం కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : జాతీయబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గదుల వెంకట్రావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నూతన సంవత్సరం 2023 ప్రారంభం సందర్భంగా బీసీ సంఘం కార్యాలయంలో కేకు కట్ చేసి సంఘం కార్యవర్గ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గదుల వెంకటరావు మాట్లాడుతూ గత 2022 సంవత్సరంలో ప్రజలు అనేక రోగాలతో సమస్యలతో ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఈ నూతన సంవత్సరం 2023 సంవత్సరములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం,సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, మధ్య అప్పారావు, ఉపాధ్యక్షుడు మలిచర్ల దుర్గారావు, రామేశ్వరం రామారావు, కిల్లంపల్లి ఆచారి, పడగలబంగారు రాజు, గువ్వల రవికుమార్, వందిరి లక్ష్మారెడ్డి, దువ్వఅప్పారావు, దువ్వ సన్యాసిరావు, ఎస్ ఎస్ రెడ్డి, దువ్వ వేణు, బేపల బుచ్చిబాబు, గోలగాని బంగారు రాజు మొదలగు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల రక్షణ కోసం పోరాటం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రిజర్వేషన్ల రక్షణ కోసం పోరాటాలు చేస్తామని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో, రాష్ట్రంలో రిజర్వేషన్లు కనుమరుగయ్యేల ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన ఏకలవ్య పాఠశాలల ఉపాధ్యాయుల నియామకంలో రిజర్వేషన్లు అమలు చేయలేదన్నారు, అలాగే జీవో నెంబర్ 3 రక్షణ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు తూట్లు పొడుస్తున్నారన్నారు.

పట్టణ ప్రముఖులకు రోటరీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రముఖలకు ఆదివారం అధ్యక్షులు జెసి రాజు ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులకు నూతన సంవత్సర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ముందుగ రోటరీ సభ్యులు, హుడా ముస్లిం వెల్ఫేర్ సభ్యులు రోటరీ అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియ చేసి కేక్ కట్ చేసి ఓకరినొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.అనంతరం రోటరీ ప్రతినిధులు మాజీ మంత్రి వర్యులు సుజయ్ కృష్ణ రంగారావు ,బేబీ నాయనలను కోటలో కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. 2023 సంవత్సరం పర్యావరణానికి ప్రాధాన్యత నివ్వాలని కోరుతూ రోటరీ రూపొందించిన గో గ్రీన్ గోడ ప్రతులను వారిచేత విడుదల చేయించారు. అనంతరం మాజీ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు తూముల భాస్కర రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అచ్యుతావల్లి , రోటరీ అసిస్టెంట్ గవర్నర్ తూముల కార్తిక్ లను కలదు పుష్పాలను అందుంచి శుభాకాంక్షలు అందించారు.అలాగే స్థన్నిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి, పిపి యూనిట్ వైద్యులు సంతోష్ ప్రజా డాక్టర్ రామ్ నరేష్ , డాక్టర్ దివాకర్ బాబు కు, ఎన్నారై ఎండి సింద్రీ శ్రీనివాసన్ కు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు శ్రీ హరి, శంకర రావు, శ్రీనివాసన్, దేవిడ్ జె విక్టర్, అవినాష్, ప్రవీణ్ కుమార్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీసీసీబీ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వేపాడ : మండలం లోని నీలకంఠ రాజపురం గ్రామంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొని ఆయన జన్మదిన వేడుకలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తో పాటు జెడ్పిటిసి సభ్యులు సేనాపతి అప్పలనాయుడు డిసిసిబి చైర్మన్ జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో వందలాదిమంది అభిమానులు పాల్గొని తన ఆదిత్య స్వీకరించారు.

ఉద్యోగ సంఘ కాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కేలాండర్ ను జిల్లా కలెక్టర్, ఎ.సూర్యకుమారి ఆదివారం ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు పి.రామచంద్రరావు, కంది వెంకటరమణ, జిల్లా కోశాధికారి వై శంకరరావు, ఉపాధ్యక్షులు బాలాజీ పాణిగ్రహి, పెన్షన్ దార్ల కార్యవర్గ సభ్యులు వి.వి.రమణ, జిల్లా సంయుక్త కార్యదర్శి లెంక సత్తిబాబు, కె.రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల సహకారంతోనే జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతున్నామని,నూతన సంవత్సరంలో ఇదే సహకారం కొనసాగలన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రణాళిక శాఖ ఉద్యోగుల సహాయం

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందజేసే నిమిత్తం తమ వంతు సాయం చేసేందుకు జిల్లా ప్రణాళిక విభాగం అధికారులు, ఉద్యోగులు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన పౌష్టికాహారం అందించే నిమిత్తం ప్రణాళిక శాఖలోని ఉప గణాంక అధికారులు, సహాయ గణాంక అధికారులు, కార్యాలయంలో పనిచేసే అధికారులంతా కలసి రూ.25 వేలు క్షయ వ్యాధిగ్రస్తుల సహాయం కోసం సమకూర్చారు. ఈ మొత్తాన్ని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారికు నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ మొత్తాన్ని అందజేసిన ముఖ్య ప్రణాళిక అధికారి, వారి కార్యాలయ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రణాళిక శాఖ ఉద్యోగులు ఇతర శాఖల సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

కన్వీనర్లు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామంలో పింఛన్లను ఆదివారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా డీకే పట్నం సచివాలయం పరిధిలోని గోచక్క పంచాయతీ లి డికి వలస ఇతర గ్రామాల్లో ఎంపీటీసీ వాటిక సత్యవతి, వైసిపి నాయకులు సుందర్ రావు తో పాటు వాలంటీర్లు ఆయా గ్రామాల్లో ఉన్న పింఛన్దారులకు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేశారు. ఇదివరకు పెంచినదారులకు భరోసా కలుగుతుందని పింఛన్దారులకు భరోసా కదుతుందని తెలిపారు వాలంటీర్లు మాత్రమే పింఛన్లు పంపిణీ చేసేవారు అయితే ప్రభుత్వము ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వాలంటీర్లతో పాటు సచివాలయాల కన్వీనర్లను నియమించింది దీని ద్వారా పింఛన్దారులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఉన్న తెలుసుకొని ఉన్నత అధికారులకు తెలియజేయునన్నారు .ప్రభుత్వం ఈ నెల నుంచి నూతనంగా కన్వీనర్లు వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయడం పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పదోన్నతి పొందిన రెవెన్యూ సిబ్బందికి వీడ్కోలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడుగా పనిజేసి డిప్యూటీ తహశీల్దార్ గా పదోన్నతి పొందిన కిరీటి, రెవెన్యూ పర్యవేక్షకులుగా పనిచేసి సీనియర్ సహాయ కులుగా పదోన్నతి పొందిన రాజేష్ లకు ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా రెవెన్యు సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.మండలములోని జోగమ్మపేట రిసార్టులో కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా తహశీల్దార్ ఎన్వీ రమణ, డిప్యూటీ తహశీల్దార్ షేక్ ఇబ్రహీంలకు కార్యాలయ సిబ్బంది, 21 గ్రామ సచివాలయాల రెవెన్యూ అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓల సంఘం నాయకులు కుమార్, కిరణ్, ఉదయ్, తదితరులతో పాటు రీసర్వే విభాగ డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

కారు, మోటార్ సైకిల్ ఢీకొని ఒకరి మృతి..మరో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ దరి దేశ తల్లి గుడి ఆదివారం ఉదయం తెల్లవారుజామున పెట్రోల్ బంకులో పెట్రోల్ వెయ్యడానికి వెళుతున్న మారుతి 800 కారును అదే సమయంలో రాంబద్రపురం వైపు నుండి బొబ్బిలి మోటార్ సైకిల్ పై వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో ఒకరి మృతిచెందగా, మరొక యువకుడు పరిస్థితి విషమంగా మారగా, మరొక యువకుడుకు గాయాలు అయినవి. ప్రమాద సంఘటనపై ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి మృతి చెందిన యువకుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇరువురి యువకులను స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయనగరం మహారాజు ఆసుపత్రి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సంఘటన మృతి చెందిన గల్ల వాసు (22) తో పాటు బొబ్బిలి పట్టణానికి చెందిన బొబ్బిలి హేమంత్ , పార్వతీపురానికి చెందిన హరీష్ బొబ్బిలి వస్తుండగా మార్గమధ్యంలో బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ దాటిన తర్వాత దేశమ్మ తల్లి గుడి వద్ద కు వస్తుండగా అదే సమయంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దారిలో గెంబలి శ్రీను పెట్రోల్ బంకులో పెట్రోల్ వెయ్యడానికి వెళ్తుండగా మోటర్ సైకిల్ కారును ఢీకొన్న సంఘటనలో మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేస్తున్న బొబ్బిలి పట్టణం గొల్లపల్లి గ్రామానికి చెందిన గల గల్ల వాసు (22) మోటార్ సైకిల్ నుంచి తుళ్ళి పడి తలకు తీవ్రంగా గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన బొబ్బిలి హేమంత్, హరీష్ లను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గల గల్ల వాసు కు తల్లి కృష్ణవేణి, తండ్రి సత్యనారాయణ కలరు. కుటుంబాన్ని పోషించే కొడుకు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుడు కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద తీవ్రంగా రోదించారు. ప్రమాద సంఘటనపై పట్టణ సీఐ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన సామాజిక భద్రత పింఛన్ సొమ్ము రూ.2750 చొప్పున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులకు ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు బగత వెంకటేశ్వరరావు, ఈఓ పాత్రో ఎస్.కోట పట్టణంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు పింఛన్ సొమ్మును పెంచుకుంటూ వెళ్లడం అభినందనీయమని, వచ్చే ఏడాది ఈ మొత్తం రూ.3000 అవుతుందని తెలిపారు. ఇక అర్హులందరికీ ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తోందన్నారు. ఒకవేళ అర్హుడై ఉండి పింఛన్ ఎవరికైనా మంజూరు కాకుంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

డాక్టర్ కేఏ నాయుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కే ఏ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు ఇంటి వద్ద కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జెడ్పిటిసి బండారు బాలాజీ, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, సీనియర్ నాయకులు గోపాలరాజు, టిడిపి నాయకులు ప్రదీప్ కుమార్, బొడ్డు ఉమా మహేశ్వర రావు, కోడి సతీష్, అరుణ, లంక బంగారు నాయుడు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

పేదలకు దుప్పట్లు, బట్టలు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామంలో అర్ఫన్ చర్చ్ ఫాదర్ ఎం.విజయకుమార్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, బట్టలను ఆదివారం పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోసెఫ్, సామెయేలు తదితరులు పాల్గొన్నారు.

కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆదివారం జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయంలో ఆయన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శివరామకృష్ణకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు, నాయకులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : బొడ్డవరలోని ఎమ్మెల్సీ రఘురాజు స్వగృహంలో ఆదివారం ఉదయం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరై ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ రఘురాజు ఆకాంక్షించారు.కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శివరామకృష్ణకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

దివ్యాంగుల సమక్షంలో న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర - పూసపాటిరేగ : మండలంలో కోనడ జంక్షన్ వద్ద గల వికలాంగుల ఆర్గనైజేషన్ లో ఆదివారం నాదు హెల్ప్ అండ్ హెూప్ స్వచ్ఛంద సంస్థలు వికలాంగులతో కలిసి కొత్త సంవత్సర సంబరాలు జరుపుకున్నారు ఆర్గనైజేషన్ నెంబర్ అయినా పిన్నింటి జోష్ కుమార్ మరియు పిన్నింటి గాయత్రి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరాన్ని 170 మంది వికలాంగు విద్యార్థులతో కలిపి సెలబ్రేట్ చేసుకోవడం మరియు వాళ్లకి భోజనాలు అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఇటువంటి కార్యక్రమాలు ఈ సంస్థ తరపున ఇంకా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ అండ్ హెూప్ స్వచ్ఛంద సంస్థ మెంబర్స్ పిన్నింటి అల్లం నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు

సీతానగరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బలగ రవనమ్మ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జిలకు ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ, ఎంఈఓ సూరి దేముడు, ఉపాధి హామీ పథకం ఏపిఓ నాగలక్ష్మి, వైద్యులు శిరీష, రాధాకాంత్, వెలుగు ఏపిఎం శ్రీరాములు నాయుడు, ఆర్‌డబ్లుఎస్ జేఈ పవన్ కుమార్,35గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది నాని, శేఖర్, ప్రసాద్, అటెండర్లు, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ఉపాధ్యాయసంఘాల నేతలు, సచివాలయాల సిబ్బంది తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారంతా అనంతరం ఎమ్మెల్యే జోగారావు ఇంటివద్దకు వెళ్ళి అయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీడీఓ కృష్ణ మహేష్ రెడ్డికి, ఎంఈఓ సూరి దేముడుకు, ఎస్ఐ నీలకంఠంకు, తహశీల్దార్ ఎన్వీ రమణనుకు వారి వారి శాఖల సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సీఐ అప్పలనాయుడుకు అవార్డు అందచేత

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడుకు జిల్లా ఎస్పీ ఎం.దీపికా పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. నేర పరిశోధనలో మంచి ప్రతిభ కనబరిచినందుకుగాను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది సీఐ అప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచితంగా బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : బియ్యం కార్డుదారులకు ఆదివారం నుండి బియ్యం ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్.ఎఫ్.ఎస్.ఏ) కార్డుదారులకు ఉచితంగా బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించిందని, దానిని రాష్ట్ర ప్రభుత్వం విస్తరిస్తూ జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్.ఎఫ్.ఎస్.ఏ) పరిధిలో లేని కార్డుదారులకు కూడా ఉచితంగా బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇప్పటి వరకు కిలో బియ్యాన్ని రూపాయికి అందించడం జరిగిందని, ఇకపై దాన్ని ఉచితంగా అందించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా 2.75 లక్షల మంది కార్డుదారులు లబ్ధిపొందుతారని ఆయన పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు అత్తయ్య ఎల్లమ్మ మృతికి పలువురు సంతాపం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అత్తయ్య ఎల్లమ్మ మృతికి పలువురు సంతాపం తెలియజేశారు. శనివారం రాత్రి ఎల్లమ్మ(77) మార్కొండ పుట్టి గ్రామంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు తో పాటు కుటుంబ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి ఇతర నాయకులు బంధువులు అభిమానులు పరామర్శించారు. ఎల్లమ్మ మృతికి మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి జగదీష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ద్వారపు రెడ్డి శ్రీదేవి అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు, మండల, పట్టణ పార్టీల అధ్యక్షులు డి మోహన్ రావు, జి రవికుమార్, మాజీ పట్టణ మండల అధ్యక్షులు కోల వెంకట్రావు, గొంగాడ రామ్మూర్తి, మాజీ ఏఎంసి చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, అరకు పార్లమెంటరీ తెలుగు యువత ప్రతినిధి ఉపాధ్యక్షులు కే ప్రదీప్ రవిశంకర్, వెంకన్నపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజయ్ రావు పార్టీ నాయకులు కార్యకర్తలు సంతాపం తెలియజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - జామి : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ పలు ప్రాంతాలలో సందడి చేసారు. జామిలోని బిసి కాలనీలో యువత, మహిళలు సంయుక్తంగా ఆటపాటలతో మునిగి తేలారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌ను కట్ చేసారు. ఇక ఆదివారం ఉదయం ప్రజా ప్రతినిధులు ఇళ్ళన్నీ అధికారులు, గ్రామ స్థాయి నేతలతో నిండిపోయాయి. జెడ్పిటిసి గొర్లె సరయును, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్‌ను జామిలోని వారి ఇంటి వద్ద అధికారులు, స్థానిక నేతలు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. జామి సర్పంచ్ చిప్పాడ లక్ష్మి. ఉప సర్పంచ్ అల్లు పద్మలను స్థానిక పంచాయతీ సిబ్బంది, వివిద విభాగాల అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్లు అంతా కలిసి ఉప సర్పంచ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డా. కె.ఎ.నాయుడు వద్దకు ఈనియోజకవర్గ పరిదిలోని టీడీపీ నేతలు వెళ్లి శుభాకాంక్షలు తెలపగా, ఎస్‌కో నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు రెండు వర్గాలు వీడి ఒక వర్గం కోళ్ళ లలితకుమారి వద్దకు, మరో వర్గం గొంప కృష్ణ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జామి ఎస్ఐ జి. వీరబాబు పహారా నిర్వహించారు.